క్లుప్తంగా

క్యాంపునకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు?

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యపై ఈ నెల 23న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు 16 మంది శుక్రవారం నుంచి క్యాంపునకు వెళ్లనున్నట్లు సమాచారం. గురువారం భువనగిరి పట్టణ శివారులో సమావేశమైన కౌన్సిలర్లు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 23వ తేదీన నేరుగా సమావేశానికి రానున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్‌కు చెందిన 9 మంది కౌన్సిలర్లు గురువారం స్థానిక రహదారి బంగ్లాలో సమావేశం అయ్యారు. అవిశ్వాస తీర్మానం రోజు తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు.

భూ ఆక్రమణపై విచారణ

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లిలో ప్రభుత్వ భూమి కబ్జా చేశారని పలువురు గ్రామస్తులు అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఆర్ఐ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి నర్సింహ విచారణ చేశారు. యాదాద్రి హిల్స్ వెంచర్, శ్రీని డెవలపర్స్ భూములను పరిశీలించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.

చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు

యాదగిరిగుట్ట : చిన్నారులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని పలు హోటళ్లు, దుకాణాల్లో స్మైల్ టీం ఇంచార్జ్, ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. హోటళ్లలో పని చేస్తున్న వారి వివరాలు సేకరించారు. అనుమానితుల ఆధార్‌కార్డులను పరిశీలించారు. యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల్లో నలుగురు చిన్నారులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. తుర్కపల్లి, రాజాపేట, ఆలేరు, యాదగిరిగుట్ట, గుండాల, మోటకొండూర్ మండలాల్లో తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరు బాలరాజు గౌడ్ అన్నారు. గురువారం రైతు , కార్మిక ,కూలీ సంఘాల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మంగ నర్సింహులు, పాండు, మల్లేశం, పోశెట్టి ఉన్నారు.

ఆదర్శ పాఠశాల వసతి గృహం పరిశీలన

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు గురువారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. వసతి గృహంలో మంచి నీటి వసతి కల్పించాలన్నారు. ఫ్యాన్లు, డోర్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వంశీ, ఫర్దీన్, నరేందర్, శివ మని, ధనుష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులకు సన్మానం


ఆలేరురూరల్ : మహేష్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్ గౌడ్

యాదగిరిగుట్ట: ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన బల్మూరి వెంకట్, బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌లను గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హైదరాబాద్‌లో సన్మానించారు. అనంతరం యాదాద్రీశుడి లడ్డూ ప్రసాదం అందజేశారు.

ఆలేరురూరల్ : ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్‌లోని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన వడ్డె సాక్కమ్మ, ఎర్రంబెల్లికి చెందిన గాయరగొరుకంటి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతులు చందుపట్ల పీఏసీఎస్ సభ్యులు కావడంతో ఆ సంఘం తరఫున మృతుల కుటుంబాలకు రూ.30 వేల చొప్పున గురువారం పీఏసీఎస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గందమల్ల వెంకటేశ్వర్లు, పెద్దింటి మల్లారెడ్డి, సీఈఓ దంతూరి నర్సింహ, సత్తయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో పీఏసీఎస్ సభ్యుడు మేకల పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరగాని పుల్లయ్య, ఎంపీటీసీ కాల్నె అయిలయ్య పాల్గొన్నారు.

పేదలకు అందని ప్రభుత్వ వైద్యం

- గుండాల పీహెచ్‌సీలో వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత
- సాయంత్రం 4గంటలకే ఆస్పత్రికి తాళం
- అత్యవసర సమయంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- 24గంటలు వైద్య సేవలందించాలని వేడుకోలు



గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గుండాల : గుండాల మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారింది. మండల కేంద్రంలో ఉన్న పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది కొరతతో రోగులకు మెరుగైన వైద్యం అందడం లేదు. పీహెచ్‌సీలో కనీస సౌకర్యాలు లేకపోగా వైద్యులు అందుబాటులో లేక అనారోగ్యానికి గురైన వారు పీహెచ్‌సీకి వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. పీహెచ్‌సీలో కనీసం 12 గంటలు కూడా వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య కేంద్రాన్ని ఉదయం 9 గంటలకు తెరవడం సాయంత్రం 4గంటలకే తాళాలు వేస్తుండడంతో అత్యవసర వైద్యానికి వచ్చే వారికి నిరాశ ఎదురవుతోంది. మెరుగైన వైద్యం కోసం మండలానికి చెందిన ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

వైద్యులు..సిబ్బంది కొరత

మండలంలో 20గ్రామాలున్నాయి. సుమారుగా 32వేల జనాభా ఉంది. ఇంత జనాభాకు మండలంలో ఉన్న ఈ ఒక్క పీహెచ్‌సీనే దిక్కు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజు 80 నుంచి 100 మంది వరకు రోగులకు వైద్యం కోసం వస్తుంటారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 17 మంది సిబ్బందికి 9 మందే ఉన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు సూపర్‌వైజర్లు, ఎంపీహెచ్‌ఏలు నలుగురు, డీఈఓ ఆపరేటర్ 1, 8 సబ్ సెంటర్లకు 8 మంది రెగ్యులర్ ఏఎన్‌ఎంలతో పాటు అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు పీహెచ్‌సీలో 24గంటలు వైద్య సేవలందే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలి. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆపత్కాలంలో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ దవాఖానాలకు వెళ్లాల్సి వస్తుంది.

\- రాపోలు అశోక్, బ్రాహ్మణపల్లి

మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం



ప్రతి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సుమారుగా 80 నుంచి 100 మంది వస్తున్నారు. పీహెచ్‌సీకి వచ్చిన వారికి మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజర్ పోస్టులు 2, 8 సబ్ సెంటర్లకు 8 మంది రెగ్యులర్ ఏఎన్‌ఎంలు, నైట్ వాచ్‌మెన్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

\-హైమావతి, మండల వైద్యాధికారి

మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేస్తా


మాట్లాడుతున్న మందుల సామేల్

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు వెడల్పునకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణంలోని రోడ్డు వెంట ఉన్న 72 కరెంటు స్తంభాలను తొలగించడానికి రూ.45 లక్షలు మంజూరయ్యాయన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి జగ్జీవన్‌రామ్ చౌరస్తా వరకు బీటీ రోడ్డుకు బదులు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా అంచనా వ్యయాలను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. 431 సర్వే నెంబర్‌లోని మున్సిపాలిటీ స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనాలను స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశామన్నారు. మోత్కూరులో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం త్వరలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలవనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, పలువురు నాయకులు ఉన్నారు.

రామాలయాలను శుభ్రం చేయాలి


రామాలయంలో చెత్త ఎత్తుతున్న బీజేపీ నాయకులు

భువనగిరి : గ్రామాల్లోని రామాలయాలను శుభ్రం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద సీతారామాంజనేయ స్వామి దేవాలయ ఆవరణాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య రామామందిరాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలో రామాలయాలను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా ఆలయాల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్,రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, విజయకుమార్, నల్లమాస సుమవెంకటేశ్వర్లు,జనగాం కవితా నర్సింహచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, పట్నం కపిల్, మల్లిక, కిషన్‌జీ, రాజు, రమేష్, సంతోష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్ 1993–94 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదిరెడ్డి, సందీప్,చంద్రమోహన్, మాధవరెడ్డి, చంద్రమౌళి, రజనీకుమార్, మధుసూదన్,దామోదర్ రెడి,దయాకర్ రెడ్డి, ఇస్తారి, సంజీవ, శ్యామల, జయసుధ, జ్యోతి పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలని సమ్మె


సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, జూన్ 2021 నుంచి రావాల్సిన ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ వేతనాలు నెలనెలా సక్రమంగా రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం పెంచిన రూ.10వేల వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్, గ్లౌజ్‌లు, సబ్బులు, నూనె తదితర వసతులన్ని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కె. బాలయ్య, నరేశ్, శంకర్, రాజు, బాబు, పరమేశ్, హరికృష్ణ, రవి, బాలస్వామి, జంగయ్య, కిష్టయ్య, లింగయ్య, రాములు, బుచ్చయ్య, పోశయ్య, సంతోష్, నిర్మల, సుశీల, లలిత, చంద్రకళ, మమత, కృష్ణవేణి, సబిత, నాగమ్మ, బుచ్చమ్మ, లక్ష్మమ్మ, సాగర్, విక్రమ్, కొండల్, వెంకటేశ్, కవిత, నర్సింహ, సత్తయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

21న ఉమ్మడి జిల్లా ఖోఖో జట్ల ఎంపికలు

భువనగిరి : ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఖోఖో సీనియర్ పురుషులు, మహిళల జట్ల ఎంపిక పోటీలు ఈనెల 21న నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరిలోని ఇండోర్ స్టేడియం వద్ద ఉదయం 10 గంటలకు పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్‌కార్డుతో హాజరు కావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరిలో భువనగిరిలో జరగనున్న 56వ సీనియర్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు రమేష్‌రెడ్డి (9963085686), అంజనేయులు (9848825255) ను సంప్రదించాలని కోరారు.

పీఏసీఎస్ సభ్యత్వ రుసుము తగ్గించాలని ధర్నా


ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

సంస్థాన్ నారాయణపురం: పీఏసీఎస్‌లో పెంచిన రైతుల సభ్యత్వ రుసుమును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం సంస్థాన్ నారాయణపురం పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు నాయకులు మాట్లాడుతూ పీఏసీఎస్‌లో రైతు సభ్యత్వ రుసమును రూ.3వేల నుంచి రూ.311 తగ్గించాలన్నారు. అదే విధంగా మూతపడిన పెట్రోల్ బంక్‌ను తిరిగి ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, పోట్ట శంకరయ్య, సుర్వి నర్సింహ్మా, పల్లె మల్లారెడ్డి, ముత్యాలు, ఇద్దయ్య, గాలయ్య పాల్గొన్నారు .

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : వరంగల్- ఖమ్మం - నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వీరాబాయి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. గతంలో ఓటుహక్కు కల్గినవారితో పాటు నవంబర్ 1, 2020 నాటికి డిగ్రీ లేదా డిప్లమా పాసైన వారంతా ఓటు కోసం దరఖాస్తు చేసు కోవాలన్నారు. జనరల్ ఓటు హక్కు ఉన్న మండలంలో మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. ఎపిక్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న చేపట్టనున్న దేశవ్యాప్తం ఆందోళనను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ అన్నారు. గురువారం సీఐటీయూ సంఘానికి సంబంధించిన క్యాలెండర్‌ను పలువురు కార్మికులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నూతన మోటర్ వెహికిల్ చట్టంతో ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వినర్ సంగిరాజు సిద్దులు, పుప్పాల నాగయ్య, భిక్షపతి, సుధాకర్, నర్సింహులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ


యాదగిరిగుట్ట : డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని కురుమ సంఘ భవన్‌లో గురువారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన కురుమ సంఘం, గొర్రె కాపరుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కవిడే మహేందర్, జనరల్ సెక్రటరీ కొక్కలకొండ దేవేందర్, పట్టణ అధ్యక్షులు కర్రె లక్ష్మయ్య, మండల కమిటి సభ్యులు ఎడపల్లి పర్వతాలు, జెట్ట సాగర్, తోటకూరి యాదయ్య, దొడ్డి రవి, మహేందర్, బొట్టు స్వామి, సత్తయ్య, బైర శ్రీరాములు, సిద్దులు, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో..

రామన్నపేట : టీయూటీఎఫ్ న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీని గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయ్యాల భిక్షమయ్య, బాణాల రాంరెడ్డి, కుమ్మరికుంట్ల క్రిష్ణయ్య, పంతంగి సత్తయ్య, సూరిబాబు, పాల్వంచ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


డ్రోన్ పనితీరుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రామన్నపేట : కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్ ముత్యాల సుజాత అన్నారు. గురువారం రామన్నపేట కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో సిర్నెముల గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఎల్‌ఈడీ స్క్రీన్స్‌పై ప్రదర్శించారు. అనంతరం కేంద్రప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్ పనితీరుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రణయ్, పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్, వివిధ శాఖల అధికారులు చెరుపల్లి మల్లేశం, కవిత, మామిండ్ల కిరణ్, ఆవనగంటి నర్సింహ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేయాలి

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని చీమలకొండూర్ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో గత ప్రభుత్వం అనుసరించిన నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడుస్తున్న హామీలను అమలు చేయలేదన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్, మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, వడ్డెబోయిన వెంకటేశం, ఈర్లపల్లి ముత్యాలు, బోయ ఆంజనేయులు, రావుల కిష్టయ్య, మాదాన బాల్లరాజు, జిల్లపల్లి నవీన్, బోడ సరిత పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు

భువనగిరి : హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి మీడియా వర్క్ షాప్‌కు హాజరైన కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్యను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయన వెంట కౌన్సిలర్ రత్నపురం బలరాం, పలువురు నాయకులు ఉన్నారు.

నర్సింహా రెడ్డి సేవలు మరువలేనివి

భువనగిరి రూరల్ : బస్వాపురం గ్రామ అభివృద్ధికి బెజ్జంకి వెంకట నర్సింహ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని బస్వాపురం గ్రామంలో వెంకట నర్సింహరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్, రేణుక, శాహీనబేగం, బాగ్యమ్మ, బాలమణి, మచ్చ ఐలేష్, ఉడుత బాలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : ఈ నెల 20న కు రుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బం డి వెంకన్న అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు తుప్పతి కృష్ణమూర్తి, ఐలయ్య, మరాతి సోమయ్య పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో అయోధ్య అక్షింతల కలశాలను గురువారం ఊరేగించారు. ఈ సందర్భంగా అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామంలో జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ అక్షింతలను ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్ : దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలతో పాటు పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.


ఆత్మకూరు(ఎం) : ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బీజేపీ జిల్లా కమిటీలో ముగ్గురికి చోటు


జిల్లా కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట : బీజేపీ జిల్లా కమిటీలో రామన్నపేట, మోత్కూరు మండలాలకు చెందిన ముగ్గురికి చోటు కల్పిస్తూ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా సింగిల్‌విండో డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, దొంతి నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శిగా వనం అంజయ్యలను నియమించారు. వారికి పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు దాసరి మల్లేశం, జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, కోకన్వీనర్ మదూరి ప్రభాకర్‌రావు గురువారం రామన్నపేటలో నియామక పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, సిందం లింగయ్య, నక్క చంద్రకళ, కూనూరు సుధాకర్, కడమంచి జంగయ్య, గొరిగె బీరప్ప, కానుగంటి అంజయ్య, హరిక్రిష్ణ, ఏలూరి రవి, యాదాసు లక్ష్మన్, చిన్న పాక స్వామి, గుండాల అంజయ్య, శుభకోటి క్రిష్ణమాచారి, సుదర్శన్, రమేష్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పాల్గొనాలి

శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అయోధ్యలో జరిగే శ్రీరామ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈనెల 29నుంచి ఫిబ్రవరి 29 వరకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో భక్తుడికి రానుపోనూ చార్జ్ రూ.1900 ఉంటుందన్నారు. దర్శనానికి వెళ్లే భక్తులకు రైలులో, అయోధ్యలో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

విజ్ఞానంతోనే సమాజాభివృద్ధి సాధ్యం

ఆత్మకూరు(ఎం): విజ్ఞానంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని యువకవి, రచయిత భైరపాక స్వామి అన్నారు. గురువారం మండలంలోని రాఘవాపురంలో రాఘవభారతి గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటం నరేష్, రాఘవ భారతి గ్రంథాలయం మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, భైరపాక నాగరాజు, ఉపాధ్యాయులు కప్పల రవి, నుడిగాలి వెంకన్న, లైబ్రరీయన్ కాటం రాజు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి : ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 2024 విద్యా సంవత్సరంలో ఐదోతరగతి ప్రవేశాల కోసం ఈ నెల 20 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరాం శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోపు రూ. 100 ఫీజు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి11న రాతపరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆర్పీలకు దుస్తులను పంపిణీ చేశారు. అమ్మనాన్న అనాథాశ్రమంలోని దేవాలయంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి రోగులకు పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు లింగస్వామి, రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, విజయలక్ష్మి, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, కొయ్యడ సైదులు, సుల్తాన్ రాజు, ఉబ్బు వరమ్మ, గోపగోని లక్ష్మణ్, కామిశెట్టి శైలజ, ఎండి.బాబాషరీఫ్, నాయకులు చింతల వెంకట్‌రెడ్డి, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, దండ అరుణ్‌కుమార్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బాలకృష్ణ, తాడూరి పరమేష్, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, చింతల సాయిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మైలార్‌గూడెం, మాసాయిపేట గ్రామానికి చెందిన పలువురు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి, బండి ముత్యాలు, కాదూరి వెంకటేష్, యాదగిరి, శ్రీను, భాస్కర్ రెడ్డి, గునగంటి బాబురావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.